ఆశ్లేష

వై. రాంబాబుశాయి

బెల్లావిస్టా స్టాప్‌లో బస్‌దిగి, బెదురు బెదురుగా చూశాను. మహానగరానికి రావడం మరీ మొదటిసారేమో, గుండె చప్పుడు కొంచెం వేగంగా ఉంది. ఆ రోజు ఉదయమే పూరీలో వొచ్చాను. నాంపల్లినుంచి నారాయణరెడ్డింటికి నాలుగు రూపాయ లడిగాడు. అచ్చ తెలుగొచ్చినా అసలు రానట్టు నటించిన రిక్షావాడు—అక్కడ రెడ్డి అద్దెకుంటున్న గదిపక్క బాత్‌రూంలో పైపునీళ్లతో పట్టిన చెమటంతా వదుల్చుకుని, చాకలి శరభయ్య ముక్కుతూ మూలుగుతూ యిస్త్రీ చేసిన బట్టలు వేసుకుని, ఆఫీసు వెదుక్కోడానికి బయలుదేరాను.

పెద్ద పెద్ద అక్షరాలతో అటువైపు అలనాడెప్పుడో కట్టివున్న ఆ సౌధం వద్ద ఆఫీసుపేరు కనిపించగానే కొండంత సంబరం కలిగింది. సముద్రంలాంటి నడిరోడ్డుని తరించి. ఆ పాతమేడ గేటుదాటి లోపల కడుగుపెట్టాను. అక్కడ లెక్కపెట్టలేనన్ని వాహనాలు విశ్రాంతి తీసుకుంటున్నాయి. స్కూటర్లున్నాయి. మోటారు సైకిళ్లున్నాయి. రకరకాల కార్లున్నాయి. ఒకమూల లారీ ఒకటుంది. దానిపక్కనే సగం చెడిన బస్సొకటి. ఇంచక్కా నిద్రపోతోంది. వాటిని దాటుకుని, రిసెప్షనిస్టు దగ్గరకు వెళ్లాను. రిసెప్షనిస్టు అందంగా మాత్రంలేదు. నన్ను నవ్వుముఖంతో చూసింది.

జేబులోంచి గవ్రరంగులో ఉన్న గవర్నమెంటువారి ఆర్డరు కాగితాన్నితీసి. చూసుకోమని సుందరి ముందు విసిరాను. ఆ కాగితం విప్పడానికే ఆమెకు అయిదు నిమిషాల పర్యంతమైంది. విప్పిచూసిన ఒప్పులకుప్ప — నోరైనా విప్పకుండా ఎడమచేతి చూపుడువేలిని ఎదురుగా ఉన్న మెట్లవెంపు చాపింది. అతిజరూరుగా ఆర్డరుకాగితాన్ని అందుకుని మెట్లమీదికి దూసుకున్నాను.

ఎస్టాబ్లిష్‌మెంట్ అసిస్టెంటు సెక్రటరీ వారి గది గుమ్మంముందు స్టూలు మీద చతికిలబడి బీడీ పొంగల స్వర్గంలో తేలిపోతున్నవాణ్ణి పర్మిషన్‌కోసం ప్రార్థించి, అయ్యవారి ముందు నిలబడ్డాను, నా ఆర్డరు కాగితాన్నీ, నా విన్నపాన్నీ అవధరించి అయ్యవారేవో అక్షరాలు రెండు మాత్రం ఆ కాగితంమీదనే రాశారు.

'యుహేవ్ టు గివ్ జాయినింగ్ రిపోర్ట్' అన్నారు.

రాసిచ్చాను.

'గివ్‌దెమ్ టు వాసన్. హివిల్ డైరెక్ట్ యు' అన్నారాయన.

వాసన్‌గారు నన్ను ఫెయిర్ కాపీయింగ్ సెక్షన్‌లో మూడు నెలపాటు ట్రెయినింగ్ కమ్మని నోట ఆర్డరు జారీ చేశారు.

ఆ విధంగా ఆఫీసులో ఒకమూలకు జేరి, నిట్టూర్పు విడిచాను. బొత్తిగా అన్యాయమైన (బి. ఏ.) చదువు చదివి రెండేళ్లపాటు కన్నతండ్రిని విసిగిస్తూ యింటిపట్టునే నిరుద్యోగిగా గడిపి, ఆ ఉద్యోగమనీ, ఈ ఉద్యోగమనీ అప్లికేషన్లకే అయిదువందలు తగలెట్టి ఎట్ట

కీలకు ఏదో ఒక ఉద్యోగం లెమ్మని సర్వీస్ కమిషన్‌వారి కరుణాకటాక్షంవల్ల చిన్న తరగతి గుమస్తాగా హైదరాబాదులో ఉద్యోగం ప్రారంభించిన ఆ క్షణంలో ఆ నిట్టూర్పు అతి సహజంగా ఉంది. నిరుద్యోగ శృంఖలాలు పెటేల్మన తెగిన క్షణం అని.

నిట్టూర్పు వెనక రిసెప్షనిస్టు చటుక్కున జ్ఞాపకం వొచ్చింది. 'కొంతమంది కోమలులంతే. చూచిన వెంటనే సుందరులనిపించరు. కనుమరుగైనా కంటిముందు నిలుస్తారు,

పక్కగదిలోంచి టైపిస్టుల చప్పుళ్ళు అతిభయంకరంగా వినిపిస్తున్నాయి. కొత్తగా వచ్చినవాణ్ణి గనక నా పక్క గుమాస్తా తనగురించి గొప్పగా కోయడం ప్రారంభించాడు. ఈ లోగా మా సెక్షన్ సూపర్నెంటటి—తెల్లగా బొద్దుగా ఉన్నాయన—వొచ్చాడు.

'ఆనంద చక్రవర్తి అంటే మన్వేనా?' అనడిగాడు.

అవునని తలూపాను.

'మూణ్ణెల్లు సర్వే సెక్షన్‌లో ఉండాలిట. ఫెయిర్ కాపీయింగ్ సెక్షన్‌లో ప్రొబెషనీస్ నేర్చుకునేదేవిటో నాకు తెలీదు. అయినా తప్పదు. ఇక్కడ ఇలా చదువుకుంటూ, తప్పులు దిద్దుకుంటూ కూచోవల్సిందే' అని చెప్పి పక్కగదిలోని తన సీట్లోకి వెళ్ళిపోయాడు సూపరింటెండెంటు.

సీనియర్ గుమస్తా ఏవో ఓసీలు చదువుతూంటే నేను యఫ్‌సీలు సరిదిద్దుతూ ఒంటిగంట వరకూ గడిపాము. అప్పటికే ఆత్మారాముడు ఆకలితో సతమత వౌతున్నాడు.

'మనకో చక్కటి కాంటీన్ ఉందండోయ్ చక్రవర్తిగారూ? అక్కడేమైనా తిన్నా తాగినా రాత్రికి భోజనంకూడా చేయనక్కర్లేదు.' అన్నాడు మా సీనియర్ ఛార్లెస్.

ఛార్లెస్ మాటల్లోని వ్యంగ్యం పూర్తిగా నా కర్థంకాలేదు. అయినా బాగుందన్నట్టు నవ్వి, ఆ కాంటీన్ ఏవిటో చూదామని వెళ్ళాను.

కాంటీన్ పైకప్పు ఒక చివికిన తడక. కాలూడిన బల్ల ఒకే ఒక్కటి అతిథులకేర్పాటు చేయబడ్డ ఆసనం. బల్లకావల తడక చాటున బొగ్గుల పొయ్యిమీద టీకెటిల్ పక్కనే పెద్దపళ్ళెంలో వడలూ, బజ్జీలూ,

పొడుగ్గా, వల్లగా ముసలితనంతో ముసిముసి నవ్వులతో ఒకాయన నన్నాహ్వానించి కూర్చుండబెట్టాడు.

'దఫ్తర్ కు నయా ఉన్నవ్? ఈడ చా మంచిగుంటది. వడ ఉన్నది. బజ్జీ ఉన్నది. ఏంది కావాలి?' అనడిగాడతను.

అత నేదేశంవాడో నా కంతుపట్టలేదు. వట్టి చా మాత్రం తాగదలచుకున్నాను. ముసలాడందించిన కప్పూ సాసరూ కరాంగుళులతో బిగించి వేడి పానీయాన్ని పెదవులకు తాకించాను. ఆ సమయానికే ఎవరో కాంటీన్‌లో అడుగుపెడితే తలెత్తి చూశాను. రిసెప్షనిస్ట్. నన్ను చూచి నవ్వింది. మనిషి అంత అందమైనది కాకపోయినా, ఆ నవ్వుమాత్రం ఎంత బాగుందని! నవ్వినప్పుడు సొట్టలుపడ్డ ఆబుగ్గలెంత బావున్నాయని! చూపు నిలబడిపోయింది.

ఆవిడ అక్కడ ఆగకుండా బల్ల కావల తడకచాటుకు వెళ్ళిపోయింది.

టీ తాగుతూ ఆలోచిస్తున్నాను. ఆమె వయస్సు ఇరవైకి తక్కువకాదు. నాకన్న పెద్దదే కావొచ్చు. అందంగా, సన్నగా, పొడుగ్గా ఉండే స్త్రీలంటే చూడాలనిపిస్తుంది. ఈవిడ అంత అందంగాలేదు. సన్నగాలేదు. పొడుగ్గాలేదు.

ముసలాడిని పిలిచి, పైసలిచ్చి, మళ్ళీ సీట్లోకి వొచ్చి కూచున్నాను,

మనిషి అంతర్యం మహా చెడ్డది. రవంత సేపు ఒంటరితనం లభించనీ అది గతాన్ని తలపోసుకుంటుంది. గతంలోని మధుర ఘట్టాల్ని నెమరు వేసుకుంటుంది. గతం ఒక్కోసారి గర్వకారణమే.

కాగితం అందుకుని, కామాక్షికి ఉత్తరం రాయడానికి వూనుకుని, ఆ పిల్లనెట్లా సంబోధించాలో తెలీక తికమకపడి, గతాన్ని తలపోసుకుంటూ కూర్చుండిపోయాను.

కామాక్షి నాతోబాటు చదువుకుంది. భావిజీవితం గురించి నాతో కలలుకంది. చీట్లపేకాడుతూ ఆవేశంతో చేతులు కలిపిన మొండిపిల్ల కామాక్షి. ఓసారి ఏదో మాటా మాటా వొచ్చి అరునెలలు నాతో మాట్లాడ్డం మానేసి, కనీసం నావంక కన్నెత్తైనా చూడకుండా గడిపి, ఒకనాటి రాత్రి పెనుతుఫానుమాదిరి పడిపోయి, భోరుమని ఏడిచేసింది, కామాక్షి ఎంత మొండిఘటమో అంత అమాయకురాలు. ఎంత అమాయకురాలో అంత చమత్కారి. ఎంత చమత్కారో అంత అందగత్తె.

కామాక్షిని తలచుకుంటే బోలెడంత గర్వం అనిపించింది అందమైన ఆడపిల్లలతో పరిచయం అంతా ఇంతా గొప్ప కాదు.

'డియర్ కామాక్షి!' అని ఉత్తరం ప్రారంభించా అనుకున్నాను. అతి సాదాగా ఉన్నట్టనిపించింది. 'ప్రియమైన స్నేహితురాలికి' అందామా అంటే అది మరీ ఎబ్బెట్టుగా కనిపించింది. మీమాంసలో కొట్టుకులాడుతూ ఉండగానే ఛార్లెస్ వొచ్చాడు. అదేదో అర్జంటన్నాడు. గడగడా చదవడం ప్రారంభించాడు. నాకు తెలీకుండానే సాయంకాలమైపోయింది.

బస్‌స్టాప్‌లో రిసెప్షనిస్ట్ నిలబడ్డుంది. ఆమెతోబాటు పదిమంది బస్‌కోసం ఎదురుచూస్తున్నారు. ఆమెపక్కనే నిలబడ్డాను. నన్నుచూచి తలవాల్చుకుంది. రెండుక్షణాల తరవాత తలఎత్తి, 'ఏ సెక్షన్‌లో పోస్టు చేశారు' అనడిగింది.

'యఫ్. సి. లో' అన్నాను.

నవ్వింది.

'ఎందుకూ కొరగానివాళ్ళని పోస్టు చేస్తారందులో. ఫరవాలేదులెండి. కొన్నాళ్ళు పనిజేస్తే మంచి సెక్షన్‌లో వేయించుకోవొచ్చు' అంది.

ఆమె మాటలు కమ్మగా ఉన్నాయి. ఆ మాటలద్వారా ఆమె అంతర్యం అందంగా కనిపించింది.

'మీ పేరేవిటన్నారు?' అని అడిగిందామె.

చెప్పాను.

'అందమైన పేరు సుమండీ!' అంది.

ఆమె పేరేవిటో అడుగుదామనుకున్నాను గాని, ఇంతలో బస్సొచ్చింది. జనం ఎగబడ్డారు. నిలబడేందుకు నాకు సీటు దొరికింది. ఆమె లేడీస్‌సీట్స్‌లో ఒకసీటు దొరికించుకుని, నన్ను చూచి గర్వంగా నవ్వింది. —ఆ నవ్వు నన్ను చాలా ఇబ్బంది పెట

ఆశ్లేష

[illegible]
కదూ కామాక్షి గొప్ప అందమైనదేగాని యింత అందంగా నవ్వడం ఆమెకు చాతకాదు.

నాకు చాలా ఆశ్చర్యం అనిపించింది: మహానగరంలో మొదటిరోజున ఈ పిల్ల నన్ను చాలాదూరం తీసుకువెళ్లింది. మనసులో నిలుపుకున్న కామాక్షిలో ఇంత కాంతినీ నాకు కనిపించని ఒకలోటును చూపింది. కామాక్షికీ ఈమెకూ పోలిక చాలా అన్యాయమే కావచ్చుగాక!

కొంచెం పల్చగా, మరికొంచెం లావుగా, చిప్పుడూ నవ్వుతూ, ఆనందమే తనైనట్లుగా ఉన్న తరుణి నామధేయం ఆశ్లేష అని ఆ మరునాడు చార్లెస్ చెబితేనే గాని తెలిసిందికాదు.

వారాంతంలో—వాల్ట్ డిస్నీ చిత్రంగదా అని మనసుపడి మధ్యాహ్నం ఆటకు నేనూ ఛార్లెస్ వెళ్లాం. మగాళ్ల క్యూ మరీ పొడుగ్గా ఉంది. మినహాయింపుల లైనులో ఎవరైనా ఎరిగున్నవాళ్లు కనిపిస్తారేమో నని వెళ్లాను. అక్కడ ఆమె కనిపించింది. నన్నుచూసి తన సహజధోరణిలో నవ్వింది.

'యూ వాంట్ ఎ టికెట్— డోంట్ యూ ?' అని అడిగింది.

'నాట్‌వన్ — టూ టికెట్స్ ప్లీజ్' అంటూ నోటందించాను.

ఆశ్లేష ఎక్కడ కూచుందో తెలీదుగాని సినిమా విడిచిపెట్టాక ఔట్‌గేట్ పక్క నోరి ముగ్గురు మగువలతో నాకోసమే ఎదురు చూస్తున్నట్టుగా నిలబడుంది.

'ఈవిడ మా పెద్దాదిన. ఉమెన్స్ కాలేజ్‌లో మాథ్స్‌లెక్చరర్. పేరు కిర్మిర. ఇదిగో ఈవిడ మా చిన్నాదిన—కల్పలత. పి. అండ్ టి. లో టెలిగా చేస్తోంది. ఈవిడ మా అమ్మగారు' అంటూ అందరినీ నాకు పరిచయం చేసింది.

'నవితో నని. మీ యిద్దరన్నయ్యలూ ఏంచేస్తున్నారో కూడా చెప్పెయ్యకూడదా!' అనడిగాను.

మరి ఆ నవ్వులోని మహత్తేమిటో తెలీదుగాని — నా కొక్కడికే అలా అని పిస్తుందో ఏమో తెలియదుగాని—అత్యంత సహజంగా, మహాద్భుతంగా నవ్వి — 'మా చరిత్రంతా సుళువుగా రాబట్టేయాలని చూస్తున్నారల్లే ఉంది. అదేంకుదరదు. మీరు మా యింటికొస్తే వివరాలన్నీ తెలుసుకోవచ్చు. మరి మాకిక సెలవు' అంటూ వాళ్లని తీసుకుని గుంపులో కలిసిపోయింది.

ఆశ్లేషతో యిలా సాన్నిహిత్యం ఏర్పడినందుకు నాకొక విధంగా గర్వంగానే ఉంది గాని ఎందుకో మనసులో ఏమూలో రవంత అనుమాన రేఖ తళుక్కుమంది. ఈ పిల్ల ఈవిధమైన సమ్మోహనాస్త్రం విడిచి, నాకు సన్నిహితవౌతూ ఏమైనా వలవన్న దలచుకుంటే—...ఈ ఆలోచన దారుణమైనదే కావచ్చుగాక [illegible] అని పించింది.

దూరంగా నిలబడ్డ ఛార్లెస్, నేను దగ్గర కాగానే — 'ఏం మిస్టర్! ఆశ్లేష నీ వెంటబడిందా?' అన్నాడు.

నా గుండె గతుక్కుమంది. వెర్రిముఖం వేసుకుని చూశాను.

'నీకావిడ సంగతి తెలీనట్టుంది. జనాన్ని తనచుట్టూ ఎలా తిప్పుకోవాలో ఆవిడకి తెలిసినట్టుగా మరెవ్వరికీ తెలీదు. వెధవ నవ్వు నవ్వుతుంది.'

ఛార్లెస్‌ను ఏదో అడగాలనిపించిందిగాని—అతనిమీద ఆ క్షణంలో రేగిన ఆగ్రహం కొద్దీ ఏం అడగాలనుకోలేదు. కోపం వొచ్చిందంటే రాదూ! ఆశ్లేష అందమైన నవ్వును వెధవ నవ్వంటాడా!! జనాన్ని తన చుట్టూ తిప్పుకోగల టెక్నిక్ ఆమెకు తెలిసి ఉండొచ్చుగాక! ఆ నవ్వు చూసిన వాడెవడూ ఆమెను పలకరించకుండా ఉండలేడు మరి!

నాలుగురోజుల్లో నాకు అతి సన్నిహితమైన ఆశ్లేష గురించే ఆలోచన సాగింది. నారాయణ గుడాలో సాయంకాలపు పొద్దుగూటి నీడ డాబామీద కుర్చీపక్క ఆలోచనతో వేడెక్కింది.

ఆశ్లేష తనచుట్టూ జనాన్ని ఎందుకు తిప్పుకుంటుంది? పెళ్లికానిపిల్ల అందంగా నవ్వితే ఆశపడ్డవాళ్లు చివరకు నిరాశతో, ఉక్రోషంతో పుట్టించిన కట్టుకథ కాకపోతే ఆశ్లేషకు ఈవిధమైన దుర్గుణం ఎందుకుంటుంది ? అంటే — ఆఫీసు వాళ్లందరికీ ఆశ్లేషమీద మంచి అభిప్రాయం లేకపోయి ఉండొచ్చు. లేక ఛార్లెస్ ఆశ్లేషకోసం అర్రులు చాచి, ఎదురుదెబ్బతిని ఉండొచ్చు. ఏమైనా ఆశ్లేషతో పరిచయం కొంచెం యింట్రెస్టింగ్‌గానే ఉంది.

సోమవారంనాడు ఉదయం సరిగా వేళకు ఆఫీసు మెట్లు అధిరోహిస్తున్నప్పుడు ఆశ్లేష నవ్వుతూ అభివందనం చేసింది. ఆ మధ్యాహ్నం కాంటీన్‌లో సాయంకాలం తనతోబాటు యింటికి రావలసిందని ఆహ్వానించింది. కొంచెం ఆలోచించి— 'ఈవేళ కాదండీ! కొంచెం అర్జంటు పనుంది' అని తప్పించుకున్నాను. ఆ మరునాటి మధ్యాహ్నం కూడా ఆమె ఆహ్వానాన్ని ఏదో



ఇంటికొచ్చి [illegible]

ఆ వారంలో ఆశ్లేష మళ్ళీ నన్ను తమ యింటికి ఆహ్వానించలేదు. కనిపించినప్పుడల్లా కమనీయంగా నవ్వడం మాత్రం మానలేదు.

ఈలోగా ఎస్టాబ్లిష్మెంటులో శర్మతో పరిచయం కొంచెం ముందుకు సాగింది. ఆఫీస్ కాంటీన్ విడిచి నేను పక్కనే ఉన్న వి. జి. కాంటీన్‌కు వెళ్ళడం ప్రారంభించాను.

ఏదో మాటల సందర్భంలో ఆశ్లేష గురించి సంభాషణ లేవదీశాను. శర్మ మరీ నిదానం మనిషి. ఏ విషయం గురించీ తన సొంత అభిప్రాయమంటూ చెప్పడు. ఆశ్లేష గురించి అతనేమీ చెప్పలేదు. బహుశా అతనికి మనుషుల గురించి ఏవిధమైన ఇంట్రస్ట్ లేదేమో ననిపించింది.

మళ్ళీ సోమవారం వచ్చింది. ఆ సాయంకాలం కామాక్షినుంచి ఉత్తరం వచ్చింది. కామాక్షి అక్షరాలు చూడగానే గతుక్కుమన్నాను. గత పదిరోజుల్లోనూ నా ఆలోచనలనిండా ఆశ్లేష ఆవరించి ఉందిగాని, కామాక్షి గురించి తలచుకున్నది లేదు. ఇది నిజంగా చాలా ఆశ్చర్యాన్ని కలిగించే విషయం. కామాక్షి తన ఉత్తరంలో రెండు ముక్కల్లో అదే రాసింది— హైదరాబాదు చేరుకున్న మరుక్షణంలోనే ఉత్తరం రాస్తానని మాటిచ్చి వచ్చినవాడిని పది రోజులకు కూడా కార్డుముక్క రాయకపోతే కలిగిన కోపం కామాక్షి ఉత్తరంలో అలతిగా అగుపించింది. మరుక్షణంలో కాగితం కలం తీసుకుని, ఉత్తరం రాయడానికూర్చున్నాను.

ఇంకా చీకటి తెరలు అలముకోలేదు. నారాయణరెడ్డి ఎక్కడికి వెళ్ళాడో తెలీదు. గదిలో ఒంటరితనం నిశ్శబ్దంగా ఉంది.

'డియర్' అని ప్రారంభించాను.

'నీ ఉత్తరం కొంచెం కోపంగా ఉంది. నిజంగానే నిన్ను మరిచిపోయాను. ఇక్కడో అమ్మాయి పరిచయమైంది. నీకన్న అందమైనది...'

కామాక్షిని ఉడికించడంకోసం లేనిపోనివన్నీ రాసి, కవరంటించి, బయట పోస్టు డబ్బాలో పడవేశాను. తిరిగొస్తూంటే, ఆశ్లేష, వాళ్ళ చిన్నవాదినా కన్పించారు.

'ఏమిటిట్లా వచ్చారు' అడిగింది.

[illegible]

గనక వన్నుకట్టమన్నారుగాదు. మేముండేది చిక్కడపల్లిలో స్వామి!' అంది ఆశ్లేష.

వెళ్ళిపోతూ, వెనక్కి తిరిగి—వెంకటేశ్వర స్వామి గుడివక్కనే మాయిల్లు. కనకరత్నం అని మానాన్నగారి పేరుతో నేమ్‌ప్లేట్ ఉంటుంది. మీకెప్పుడైనా రావాలనిపిస్తే రండి' అంది.

కల్పించుకొని మాత్రం—'ఇప్పుడు రాకూడదటండి!' అంది.

'నాకు రావాలనిపించినప్పుడే వస్తాలెండి' అంటూ చురకవేశాను.

ఆశ్లేష దొంగ కోపం నటించింది. ఇద్దరూ బ్రిడ్జివైపు నడిచారు. రోడ్డు దాటిన తరువాత, చెట్టు నీడలోంచి వెనక్కి తిరిగిచూసింది ఆశ్లేష. అప్పటికింకా అక్కడే నిలబడి, వాళ్ళవైపే చూస్తున్నాను.

గదిలో చీకటలముకుంది. అయినా లైటు వెలిగించలేదు కిటికీలోంచి రోడ్డుమీద పోయేజనం కనిపిస్తున్నారు. ఆడవాళ్ళూ మగవాళ్ళూ జంటగా వెళ్ళిపోతున్నారు. అలా ఎంతసేపు కూచున్నానో నాకే తెలీదు ఆలోచనలు మనిషిని అస్వస్థుణ్ణి చేస్తాయి కాబోలు!

రెండు మూడు రోజుల తరువాత ఒకసారి ఆశ్లేషా వాళ్ళింటికి వెళ్ళాలనిపించింది గాని నిగ్రహించుకున్నాను అకారణంగా అయినవాళ్ళింటికైనా పోకూడదు.

రోజులు గడుస్తున్నాయి.

కామాక్షి ఉత్తరం రాసింది. ఆ ఉత్తరంలో నా అబద్ధాలనన్నీ గాలికొదిలేసి, వాళ్ళ నాన్నగారేదో సంబంధాలు చూస్తున్నారని రాసింది, సమయం మించనే కూడదు. అంత అయిన వెనక అలోపాలో మనడంవల్ల ప్రయోజనం ఉండదు. మా పితృదేవులకు కామాక్షి విషయమై రాసేయాలని నిర్ణయించుకున్నాను.

మగవాడన్నవాడు మనువాడక తప్పదు. మగువలెందరో మనసును లోబరుచుకోజూస్తారు. ఏ పెళ్ళికాలమూ కలలుకంటూ కూచోడం సాధ్యంకాదు. వలచి, వలపించుకుని వనితమెళ్ళో మూడుముళ్ళూ వేసే అదృష్టం అందరికీ వరించదు. అందుకే, మనసుకోరిన మగువ చేజారిపోకుండా జాగ్రత్తపడటం మాత్రం మగవాడి బాధ్యత.

[illegible]

టక్కరి బిక్కిరి చేసింది. ఆ రాత్రి పక్కమీదికి జేరినప్పుడు కామాక్షి అలా ఎందుకు రాసిందో తెలిసిపోయి, కొన్ని నవ్వొచ్చింది. నివరో అందమైన అమ్మాయిగురించి నేడిపించడానికే ఉత్తరం వ్రాశానని గ్రహించుకొంది గనక తనకోసం ఏవో సంబంధాలు చూస్తున్నారని రాసింది కామాక్షి.

గాఢ నిద్రలో కామాక్షి కలలోకి వచ్చింది. చేయందుకోబోతే దూరదూరంగా పారిపోయింది. కూడా పరుగులు పెట్టాను. ఒక పెద్ద కొండపైనుండి కామాక్షి కెవ్వుమని అరిచింది. ఎంత వెదికినా కనిపించలేదు. లోయలో ఆశ్లేష పడిఉంది. కొనఊపిరిలో ఉంది. నన్ను చూచి తన అందమైన నవ్వునవింది.

'ఆశ్లేషా!' అని అరిచాను ఆశ్చర్యంగా భయంగా బాధగా.

గదిలో ఆశ్లేషలేదు. కొండలేదు. చిక్కని చీకటి గదంతా అలముకుంది.

ఆరోజు శనివారం. సాయంకాలం ఆఫీసునుంచి వొచ్చేస్తున్నప్పుడు ఆశ్లేష మళ్ళీ తన ఆహ్వానాన్ని రిన్యూ చేసింది. 'రేపు మాత్రం మీరు మాయింటికి రాకతప్పదు. ఎందుకంటే రేపు నా పుట్టిన్రోజు. మీరు తప్పక రావాలి. రేపుసాయంకాలం మీకోసం ఎదురుచూస్తుంటాను' అని చెప్పింది.

ఆదివారంనాటి సాయంకాలం ఓమాదిరిగా అలంకరించుకుని వెళ్ళాను. ఓ గులాబిపువ్వు చేతబుచ్చుకున్నాను. కొత్త రూపాయి కాగితాన్ని ఒక తెల్లషీట్‌మీద పిన్‌చేసి— 'జీవితం కొత్త రూపాయికాగితం' విచారంతో నలిగిపోకుండా చిర్నవ్వుతో అందంగా దాచుకోండి' అని రాసి జేబులో పెట్టుకున్నాను.

నేనిచ్చిన గులాబిపువ్వును ఆనందంగా అందుకుని, తలలో పెట్టుకుంది. కవరు విప్పి, నేను రాసింది చదివి, 'థేంక్స్' చెప్పింది. ఇంట్లో ఎవ్వరూలేరు అందరూ బయటికి వెళ్ళిపోయినట్టున్నారు.

'మీ పుట్టిన్రోజుకు యిల్లంతా ఖాళీగా ఉండేదేమిటండి!' అనడిగాను.

ఆశ్లేష నవ్వేసి — 'అబద్ధం చెబితేగాని మీరు మాయింటికి రారని నాకు తెలుసు' అంది.

[illegible] ఆమె పుట్టి

ప్రాణా మెప్పుడైనా వరవాలేదు. కాని, నామీద ఇంత యింట్రస్టు ఆమెకెందుకు?

నా ఉత్సాహమంతా నీరుకారిపోయింది. కుర్చీలో మెదలకుండా కూచున్నాను. తిన డానికి తీపిగా పెట్టింది. కారంపెట్టి తీపిని చంపేసింది. తాగడానికి వేడిగా అందించింది. నాతోబాటు తనూ కాఫీ రుచిమాస్తూ — 'నన్ను మీరు అపార్థం చేసుకుంటున్నారు అవునా? అని అడిగింది.

నేను నివ్వెరబోయి చూస్తున్నాను.

'మీ మనసులో ఏముందో నాకు తెలుసు. నేనేదో మిషపెట్టి యిక్కడికి రప్పించానని మీకు చాలకోపం వొచ్చుంటుంది. అయినా నిజం చెప్పేస్తాను ఇవాళే నా పుట్టినరోజు.'

నేను నవ్వలేదు. నిజంగానే కోపం వొచ్చింది.

'అన్నిమాటలూ మీరే అనేస్తున్నారు. నా మనసు మీకు తెలుసన్నారు. కాని నిజంగా మీకు తెలీదని నాకు తెలుసు' అన్నాను.

ఆశ్లేష ముక్కుపుటాలు ఎగురుతున్నాయి. నాకళ్ళవంక సూటిగా చూస్తోంది.

'మీకీసారి నిజంగానే కోపం వొచ్చినట్టుగా ఉంది. మీ మనసేమిటో నాకు తెలీదనడం నిజంగా అన్యాయమే. తొలి రోజున మీ ముఖంచూసే మీ మనసెటువంటిదో నేను చదివేశాను. రిసెప్షనిస్టుగా అది నాధర్మం. మీకు ముక్కుమీదే కోపం.

ఆశ్లేష

అది రెండునిమిషాలే నిలుస్తుంది. మీరు ప్రతివిషయాన్నీ సీరియస్‌గా తీసుకుంటారు. ప్రతి చిన్నవిషయం గురించీ గంటలు గంటలు ఆలోచిస్తారు...' అని చెబుతూ మళ్ళీ మామూలుగా నవ్వేసి, 'మీరు నవ్వకపోతే మాత్రం బావుండదు' అని ఈసారి పకపకా నవ్వింది.

నా నిగ్రహం సన్నగిల్లి పోతోంది. కోపాన్ని మరి అభినయించలేక పోయాను.

'మరెవ్వరినీ పిలవలేదా!' అనడిగాను.

'ఇంకెవ్వరినీ పిలవాలనుకోలేదు.' ఇంట్లో వాళ్ళందరూ సినిమాకి వెళ్ళేశారు. పుట్టినరోజున ఇలా ఒంటరిగా కూచున్నాను.'

చాలాసేపు ఏం మాట్లాడాలో తెలియలేదు. ఆశ్లేష నాకళ్ళవంక సూటిగా చూడడం గమనిస్తున్నాను. ఆరోజుపుట్టినరోజు పండుగ. ఒంటరిగా కూచుంది. ఆశ్లేష అలా ఎందుకు చెప్పాలి!!

'మా అన్నయ్యలిద్దరూ ఏం చేస్తున్నారని అడిగారుగదా! పెద్దన్నయ్య మెడికల్ రిప్రెజెంటేటివ్ రెండో అన్నయ్య సెక్రటేరియట్‌లో అసిస్టెంటు'

'ఈ మాత్రం చెప్పడానికేనా నన్ను యింటికి పిలిచారు' అనడగాను.

ఆశ్లేష చాలా గంభీరంగా చూసింది. నా స్వభావం ఆమెకు పూర్తిగా అర్థమై ఉండదు. ఎదుటిమనిషి బలహీనతను ఒక తన్నుతన్నితే — నిజమంతా — బయటపడిపోతుంది. మనసు గాయపడినప్పుడే వాస్తవస్థితి విశదమయ్యేది.

'మీతో కొంచెం కష్టమే సుమండీ!' అంది ఆశ్లేష.

నేను సూటిగా చూస్తూనే ఉన్నాను. ఆమెలోని మార్పుల్ని గమనిస్తూనే ఉన్నాను. ఆమెకూ పౌరుషం ఉంది. అయినా ఆ పౌరుషాన్ని మించిన నిగ్రహం ఆమెలోఉంది.

'మరి నే వెళ్తాను' అని లేచాను.

'అప్పుడప్పుడు వొస్తుంటారుగదా!' అని అడిగింది.

'మీవాళ్ళకేం అభ్యంతరం లేకపోతే నేనిటు భోజనానికి వొచ్చినప్పుడల్లా వొస్తుంటాను' అన్నాను.

'హోటల్లోనా మీ భోజనం! చెప్పారు కాదేం? ఇవాళ మా యింట్లో భోజనం చేయకూడదా!' అని అడిగింది.

'మరో రోజెప్పుడైనా నాకు భోజనం చేయా లనిపించినప్పుడు చేస్తానులెండి' అన్నాను.

నా విసురును ఆమె చిరునవ్వుతో నిపితేసింది.

'మీ యిష్టం' అని మాత్రం అంది.

అది మొదలుగా ఆ యింటికి నారాకపోకలు అధికమయ్యాయి. సాయంకాలం వేళల్లోనే కాకుండా, శలవురోజుల్లో మధ్యాహ్నవేళల్లో కూడా వెళ్ళడం ప్రారంభించాను.

ఆశ్లేషకు పేకాట పిచ్చికూడా ఉందని తెలిసింది. మరింకేం! శలవు రోజొచ్చిందంటే చాలు—కాఫీ తాగేసి వెళ్ళేవాడిని. కాలం తెలిసేదిగాదు. అప్పుడప్పుడు వాళ్ళవదినలో అన్నయ్యలో చేతులు కలిపేవారు. వాళ్ళమ్మగారు కూడా తరచు ఆడేవారు. ఈ విధంగా వాళ్ళ కుటుంబంతో నా పరిచయం అధికమైపోయింది.

నవంబరులో కొత్తగా హైదరాబాదులో అడుగుపెట్టినవాడిని తిరిగి నవంబరొచ్చినా యింటికి వెళ్ళలేదు. కాజువల్ లీవులన్నీ గంగలో కలిపేస్తున్నాయేగాని ఏనాడూ శలవుపెట్టి ఎరగను. ఫెయిర్ కాపీయింగ్ సెక్షన్‌లో ట్రెయినీగా అడుగుపెట్టిన వాడిని పర్మనెంటుగా అక్కడే ఉండిపోయాను. కామాక్షినుంచి ఉత్తరాలు



మామూలుగానే రాస్తున్నాను: జవాబు రాయడానికి ఎక్కడలేని బద్ధకమూ అడ్డొస్తోంది.

సాన్నిహిత్యం మనిషికీ మనిషికీ మమతను పెంచుతుంది. మొదట్లో ఆశ్లేష అంటే అయిష్టం లేనివాడిని క్రమంగా కొండంత అభిమానం పెంచుకున్నాను. ఒక్కరోజు ఆశ్లేషను చూడకపోతే మనసు మనసులో ఉండేదిగాదు. ఒక్కోరోజు పేకాట జోలికి పోకుండా ఏవేవో కబుర్లు చెప్పుకుంటూ కూచునేవాళ్ళం.

ఆశ్లేష ఎంత అందంగా నవ్వగలదో అంత సునిశితంగా ఆలోచించగలదు. ఎంతగా నవ్వుతుందో, ఆమె హృదయంలో అంతగా బాధని అణచి పెట్టుకోగలదు.

ఒకరోజు సాయంకాలం—

గదిలో ఆశ్లేష ఒక్కతే ఆలోచిస్తూ కూచున్నపుడు వెనగ్గా వెళ్ళి కళ్ళుమూసాను. ఉలిక్కిపడలేదు. మెల్లగా నా చేతులు తప్పించి, తన చేతులతో అలాగే పట్టి ఉంచి, ఎంతో బాధగా నా కళ్ళల్లోకి చూసింది.

ఆమె అలా చూసినప్పుడు నేను కరిగిపోయాను.

'ఏం జరిగింది ఆశ్లేషా!' అని అడిగాను.

మామూలు మాదిరిగా కాకుండా, పెదవి విరిచి నవ్వింది ఆశ్లేష.

'నేన్నిజం చెబితే నువ్వు తప్పుగా అర్థం చేసుకోవుగదా!' అని అడిగింది.

నేనేమీ చెప్పలేదు.

'ఇన్నాళ్లూ నువ్వు నాకు చాలా దగ్గరయ్యావు. నేన్నిజంగా చెబుతాను. నువ్వేం అపార్థం చేసుకోనని మాటిస్తావా?'

ఆమె కుడిచేతిని వెచ్చగా నొక్కాను.

'నాకీ యింట్లో మనసువిప్పి చెప్పుకోడాని కెవ్వరూ లేరు. నువ్వు పరిచయం కాక ముందు ఛార్లెస్ నన్ను పరిచయం చేసుకోవాలని ప్రయత్నించాడు. మంచివాడనుకున్నాను. ఒకరోజు ఈ గదిలోనే నన్ను ఒంటరిగా లొంగదీసుకోవాలని ప్రయత్నించాడు. నాకప్పటివరకు నిజంగా ఈ స్త్రీ పురుష సంబంధాలగురించి ఏం తెలీదు. అతన్ని చెంపమీద కొట్టాను. అప్పటినుంచి వాడితో మాట్లాడ్డం మానేశాను.'

నేను వింటూ కూచున్నాను.

సపట్
మలామ్

తామర, గజ్జి, విడుము
పాదములమీద మరియు వేళ్ల మధ్య పగుళ్లను
పోగొట్టుటకు దివ్యమైనది.
SAPAT & CO., BOMBAY 2.
TEL.

ఏజెంట్లు: ది ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్
బకింగ్‌హాం పేట, విజయవాడ—2.

మీ సరకులు ఎగుమతి చేయటం ఎలా?



యంత్ర వాహినులద్వారానే!
అయితే దీన్ని కదిపే శక్తి ఏది?
ఆంధ్రా బ్యాంకు వారు మీకిచ్చు ఎగుమతి వసతులు, సహకారమే!
ఇది విదేశ మారకము, వాణిజ్య సలహాలు, విదేశాలతో సంప్రదింపులు.

ఆంధ్రా బ్యాంకును మీ ప్రప్రథమసేవగా చేసుకోండి.

ది ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్
(ఆంధ్ర ప్రదేశములో అధికమైన బ్రాంచీలుగల బ్యాంకు)
సెంట్రల్ ఆఫీసు:
సుల్తాను బజారు, హైదరాబాదు
కె. గోపాలరావు, చేర్మను
ఎం. వి. సుబ్బారావు, జనరల్ మేనేజరు

ఇండియాలో ఇదే మొదటిది



35mm హాఫ్ సినీ ప్రొజెక్టర్, ఇంటిలోనే అసలైన సినిమా చూచి ఆనందించండి. బ్యాటరీ లేక ఎలెక్ట్రిసిటీతో, సాధారణ గదిలోనే స్క్రీన్‌మీద మీరు కోరే చిత్రముల కదలిక చూడ వచ్చును. విందుగా పాట వచన, నృత్యము సినిమా హాల్‌లో చూచేట్లే వుండును. స్పెషల్ క్వాలిటీ రు. 40. ఒక ఫిలిం రీలు ఉచితం. అదనపు ఫిలిం మీటరు ఖరీదు రు. 1/-

SUPER SALES (A. P. M—40)
P. B. 1105, Delhi.

3 నెలలవరకు ఉచిత బహుమతి

కాశ్మీర్ బెంగుళూర్ ఆర్ట్ సిల్కు చీరెలు పరికొత్త ఆకర్షణీయమైన నమూనాల లోను, రంగులలోను వానవద్ద గలవు. పెద్ద సైజులలో మాత్రమే లభింపును. 1 పీస్ - చీర రు. 13-50; 2 కి రు. 26; 3 కి రు. 37-50; 4 కి రు. 47. రెండు లేక అంతకుపైన చీరెలకు ఆర్డరు పంపిన వారికి బ్లౌజు గుడ్డ ఉచితం. మీ ఆర్డరును పోస్టు పార్శిల్ ద్వారా పంపెదము.

ATLAS LIT CO., (APM-99)
P. B. 1329, Delhi 6.

ఎలెక్ట్రిక్ & రేడియో ఇంజనీరింగ్ కోర్సు

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్, రేడియో రిపేరింగ్, అసెంబ్లింగ్, ఎలెక్ట్రికల్ సూపర్‌వైజరీ, వైరింగ్ వగైరాలకు సమగ్రమైన గైడ్ (800 బొమ్మలు గలది).
రు. 12-50. వి. పి. పోస్టేజి రు. 2.

M. CHANDRAS (E)
Box No. 1271. Delhi 6.

తెల్లమచ్చలు

ఏ రకాల మచ్చల రంగు గాని, ఎరుపు గాని ఎంత పాతది, తీవ్రమైనది అయినా మా మందులతో 3 దినములలో వారి చర్మము క్రమమే పూర్తిగ సహజ వర్ణమునకు వచ్చును. ఒక మారు వాడి ప్రయోజనం పొందండి. ఒక్కొక్క రోగికి ఒక బుడ్డీ మందు ఉచితంగా పంపబడును.

NAGINA CHIKITSALYA
(AP) P. O. KATRISARAI (GAYA)

ఆశ్లేష

'మా పెద్ద వొదిన చాలా మంచిది. ఆమాటకొస్తే మా చిన్న వొదిన అంతకంటె మంచిది. కాని వాళ్ళిద్దరూ ఒక విధంగా నాకపకారం చేస్తున్నారు. ఇది చెబితే మధ్య నువ్వు నవ్వుతావేమో నని భయంగా ఉంది.'

నా ముఖంవంక ఒకసారి చూసి, నాచేతులు వదిలేసి, ముఖం వాల్చుకుని చెప్పసాగింది.

'వాళ్ళిద్దరూ పెళ్ళైనవాళ్ళు. చిన్న వొదినకి సెక్స్ పుస్తకాలంటే చాలా యిష్టం. అప్పుడప్పుడా పుస్తకాలు తెచ్చి నన్ను చదువమని బలవంతం చేసేది. నిజంగా అవి చదవడం మొదట్లో నాకిష్టం ఉండేదిగాదు. అయినా రాను రాను అవి చదవాలనే ప్రబలమైన కోర్కెను అణుచుకోడం అసాధ్యమైపోయింది. నాలో ఏమూలో దాగిన వాంఛని వీళ్ళిద్దరూ బయటికి లాగుతున్నారు. పెద్ద వొదిన వొద్దన్నానరే తన అనుభవాన్ని పూసగుచ్చినట్టు చెబుతూంటుంది. నేనేం చేయను! నేనూ మనిషినే. నాలోని కోరికల్ని ఎంత అణుచుకుందామన్నా, సాధ్యం కాకుండా ఉంది...'

ఈ మాటలు చెబుతున్నప్పుడు ఆమె కళ్ళల్లో ఎరుపొంది. శరీరంలో వణుకుంది. ఆమె ఒళ్ళంతా తపనతో కుతకుతలాడుతున్నట్లుగా ఉంది.

ఆశ్లేషని చూస్తే జాలేసింది. మనిషి నిగ్రహానికున్నాకి పరిహద్దుంది. చుట్టూ వాతావరణం నిగ్రహాన్ని నిలబడనీయనప్పుడు అడది ఆశ్లేష ఏం చేయగలదు!!

'కూచోండి! కాఫీ తీసుకొస్తాను' అని చెప్పి ఆమె లోపలికి వెళ్ళింది.

ఆశ్లేష తన విచిత్రకధని నాకెందుకు చెప్పిందో తెలియడంలేదు. ఏ నిర్ణయానికి రావటానికి భయంవేసింది.

మగువమనసు విప్పిచెప్పినా, మడుగు పరచి చెప్పినా అసలు సంగతేమిటో అవగతం కాదు.

ఇద్దరమూ కాఫీలు తాగాం. కాసేపు పేకాట ఆడుకున్నాం. అంతసేపూ ఆశ్లేష తలవంచుకునే ఉంది. ఎప్పటిలా [illegible] మాటా లేదు.

'నువ్వు పెళ్ళి చేసుకోకూడదా ఆశ్లేషా?' అన్నాను.

ఆశ్లేష చాలా సేపటివరకూ పెదవి విప్పలేదు.

'మా నాన్నగారు ఈ యిల్లుతప్ప మరేం సంపాదించలేదు. అన్నయ్యలు కట్నాల్లేకుండా పెళ్ళిళ్ళు చేసుకున్నారు. కాని నన్ను చేసుకోడానికి కట్నంలేనిదే ఎవరూ అంగీకరించడం లేదు. ఇప్పటికి పదిమందైనా నన్ను చూసివెళ్ళారు...'

ఆమె నిట్టూర్పు విడిచింది.

'నాకిప్పట్లో పెళ్ళికాదు చక్రవర్తీ! ఈ వాతావరణం మారితే నాకు పెళ్ళికాకపోయినా యిబ్బందిలేదు. వర్కింగ్ విమెన్స్ హాస్టల్లో చేరతానంటూంటే అమ్మ ఒప్పుకోడంలేదు. వీళ్ళందరి మధ్యా నేను నలిగిపోతున్నాను...'

అప్పటికి బాగా చీకటి పడిపోయింది— గదికి బయలుదేరాను. దారిపొడుగునా ఆలోచిస్తూనే ఉన్నాను. ఆకలి చచ్చిపోయింది. వొస్తూనే పడకమీదికి జేరాను.

ఆశ్లేషకు పెళ్ళైతే బావున్ను. కాని, కట్నంలేనిదే ఆమెకు పెళ్ళికాదు. అన్నలిద్దరూ ఆమె విషయం పట్టించుకోరు. వొదినలిద్దరూ ఆమెను ప్రశాంతంగా బతకనీరు. తల్లి—అడది—ఏంచేయగలదు!!

ఈ పరిస్థితిలో నేనేం చేయగలను! నారాయణరెడ్డి సలహా అడుగుదామనుకున్నాను. కాని అతను కధంతావిని, ఒక వెకిలినవ్వు నవ్వుతాడని భయపడి కళ్ళు మూసుకుని పడుకున్నాను.

మరునాడు ఒళ్ళంతా నొప్పులుగా ఉంది. ఆఫీసుకి శలవు పెట్టాను. సాయంకాలానికి మాటమూడు జ్వరంవచ్చింది. రెండవ రోజున కూడా శలవుచీటీ పంపక తప్పలేదు. ఆ సాయంకాలానికి జ్వరం తగ్గలేదు. డాక్టరు దగ్గిరికి వెడదామని బయలుదేరాను. నాకు తెలీకుండానే ఆశ్లేషవాళ్ళింటికి వెళ్ళాను.

ఆశ్లేష ఆ రోజు [illegible] నవ్వింది.

'ఏంటిస్వామీ! ఎప్పుడూలేంది శలవు పెట్టావ్' అన్నది.

జ్వరం అని చెప్పలేదు. చెబితే [illegible], అక్కడే ఉండిపొమ్మంటుంది.

'ఏంలేదు — శలవుపెడదామని మనసు

మాట కొంచెం తడబడింది. ఒంటి మీద చెయ్యేసి చూసింది ఆశ్లేష.

'ఏమిటిది—ఒళ్ళు పేలిపోతోంది. జ్వరం వచ్చిందా!' అనడిగింది.

టెంపరేచర్ చూసింది. మూటనాలుగు. 'వెళ్తా'ని లేచాను. తనమీద ఒట్టు పెట్టుకుంది. అప్పుడు చూడాలి ఆమె కళ్ళు. నీళ్ళు పెల్లుబికొచ్చి, గిర్రున తిరుగుతూ దూరంగా తెల్లమేఘం వెనకనుంచి కప్పిస్తున్న రెండు నక్షత్రాల్లాగా ఉన్నాయి. అప్పుడు చూడాలి ఆమె పెదవులు. అంత అందంగా నవ్వే ఆ పెదవులు కొంచెం భయంతో, తనకు అత్యంత అభిమాన పాత్రమైన నాకు జ్వరం వచ్చిందన్న ఆవేదనతో చలికాలంలో తెల్లవారు జామున గడగడ వణుకుతున్నట్టు.

మంచంమీద పడుకున్నాను. దుప్పటి కప్పింది. డాక్టరొచ్చి, యింజక్షన్ యిచ్చి వెళ్ళాడు.

ఒక రాత్రివేళ మెలకువ వచ్చిచూస్తే, ఆశ్లేష నాకాళ్ళదగ్గర పడుకునుంది.

ఆప్యాయంగా తల నిమిరాను. ఆమెకు మెలకువ వొచ్చేసింది. లేచి నిలబడింది.

'ఆశ్లేషా!' అన్నాను.

'మంచినీళ్ళు కావాలా ? కొంచెం గ్లూకోజ్ కలిపి యిచ్చేదా!'

తాగాను. మళ్ళీ ఒళ్ళు తెలీలేదు. తెల్లవారి మెలకువ వచ్చింది. లేచి, ముఖం కడుక్కుని, నాలు కుర్చీలో పడుకున్నాను. ఆశ్లేష బలవంతాన కాఫీ తాగాను.

డాక్టర్ వచ్చి ఇంజక్షన్ చేశాడు.

అలా జ్వరంతో మూడురోజులు పడి ఉన్నాను. ఆ మూడురోజులూ ఆశ్లేష ఒక్కక్షణం కూడా నన్ను విడిచి ఉండలేదు. సమయానికి సరిగ్గా అరకులిమ్మూ, కాఫ్పూ్యల్పునేస్తూ, ఇంత గ్లూకోజ్ అనీ, బార్లీ అని బలవంతాన పోస్తూ రక్తసంబంధం ఉన్న వాళ్ళకన్న ఎక్కువగా సేవ చేసింది.

ఆశ్లేషని చూస్తుంటే నాకెంతగానో గర్వం కలిగింది. ఆ వెనువెంటనే జాలీ, విచారం కలిగాయి. ఆశ్లేషవంటి ఆడది సహచరి అయిన వాడిదే అదృష్టం. ఆమె నిజంగా మనిషికాదు. ఆమెలో అన్ని మంచి గుణాలూ మూర్తీభవించి ఉన్నాయి.

గదికి వెళ్ళిపోతానని మారాం చేశాను గాని ఆశ్లేష ఒప్పుకుంది గాదు. వాళ్ళమ్మగారు కూడా బలవంతం చేశారు.

ఆరోజంతా పేకాట ఆడుతూ గడిపాము. కాసేపు పులీ—మేకా ఆడాం.

ఆ రాత్రి సరిగా నిద్రపట్టే వేళకు పక్కగదిలోంచి పెద్దన్న మాటలు గట్టిగా వినిపిస్తున్నాయి.

'అది పెళ్ళికానిపిల్ల. అతనెవరో ముక్కూ ముఖం తెలీని వాడితో యిరవై నాలుగ్గంటలూ గడుపుతోంది. అమ్మా! రేపొద్దుట ఏదైనా మాటొస్తే మనం తలెత్తుకు తిరగలేం' అంటున్నాడు.

నా నిద్ర ఎక్కడికి వెళ్ళిపోయిందో తెలీదు. ఆశ్లేష మంచితనాన్నీ, అమృత హృదయాన్నీ మిగతవాళ్ళంతా అపార్థం చేసుకుంటున్నపుడు, నా నీడనిచూసి వాళ్ళు భయపడుతున్నపుడు నారక్తం దహించుకుపోయింది.

అలాగే పడుకున్నాను.

ఆశ్లేష రాత్రి పొద్దుపోయాక గాని గదిలోకి రాలేదు. వొచ్చి నా నుదుటిపై చేయివేసింది. కళ్ళువిప్పి చూశాను.

'నువ్వింకా నిద్రపోలేదా? అనడిగింది.

'నిద్రరావడం లేద'న్నాను.

'కొంచెం బోర్న్‌విటా తాగుతావా?'

తల అడ్డంగా తిప్పాను.

'ఆశ్లేషా!' అని మెల్లగా పిలిచాను. నాకేదో చెబుదామని ఉంది. కాని నా పెదవులు కదల్లేదు. ఆశ్లేష అలా మంచం పక్కనేఉంది. ఆశ్లేష జీవితాన్ని నేను మార్చగలనా!!

దూరంగా కా మా క్షి నిలబడింది. కామాక్షి సంగతి ఆశ్లేషకి తెలీదు. నాకు కామాక్షి కావాలి, అందానికి ప్రతీకఅయిన కామాక్షిని చేజేతులా వొదులుకోలేను. కాని ఆశ్లేషనిచూస్తే అమితమైన జాలేస్తోంది. నామనసు ఎటూ నిర్ణయించుకోలేని ఒకానొక భయంకర వలయంలో కొట్టుకుంటోంది.

నిద్రపట్టేసింది.

ఆ ఉదయం అందరిదగ్గరా శలవు తీసుకుని గదికి వొచ్చాను. నారాయణరెడ్డి నన్నుచూసి ఆశ్చర్యపోయ్యాడు.

'నువ్వేమైపోయ్యావో తెలీక భయ

ఆ మరునాడు ఆఫీసుకు వెళ్ళాను. నన్నుచూసి ఆఫీసులో వాళ్ళు గుసగుసలాడారు. ఏమిటేమిటో అనుకున్నారు.

ఆశ్లేష వాళ్ళింట్లో జనం నాగురించి అనుకుంటున్నదేమిటో స్పష్టమయ్యాక మరి వాళ్ళింటికి వెళ్ళడానికి మనస్కరించలేదు.

నాలుగురోజులు పోయాక—'యింటికి రావడమే మానేశావు' అంది ఆశ్లేష.

ఆ సాయంకాలం వాళ్ళింటికి వెళ్ళాను. నన్నుచూసి ఆ శ్లే ష సంబరపడింది. ఆ సంతోషం చూసి నిజంగా ముచ్చటపడ్డాను.

'నీకోవిషయం చెప్పాలను కుంటున్నాను' అన్నాను ఏకాంతంగా ఆమెతో.

ఆమె ఏవిధమైన ఆత్రం చూపలేదు. కామాక్షివిషయం జాగ్రత్తగా వింది.

'నువ్వు తొందరగా ముహూర్తం పెట్టించు. కామాక్షిని తప్పక చూడాలి. మీ అమ్మగారిని కూడా చూడాలనుంది' అంది.

ఆ రాత్రి నిద్రపట్టే వేళవరకూ ఆశ్లేషే ఆలోచనల్లో నిలిచిఉంది.

కామాక్షి విషయం విన్నతరవాత ఆశ్లేష కట్టుకున్న అందమైన గాలిమేడ కూలిపోయి ఉంటుంది. ఏకాంతంలో గతాన్నంతా తలచుకుని, ఆశ్లేష తన దురదృష్టానికి కుమిలికుమిలి ఏడుస్తుంది. ఆమె అందమైన కళ్ళు వర్షాకాలం నాటిరాత్రి మేఘాలు శుభ్రపడి వెళ్ళిపోయాక జాలిగా దీనంగా చూచే రెండు నక్షత్రాల్లాగా ఉంటాయి. కన్నతల్లీ, తోడబుట్టిన అన్నలూ, పరిణామం తెలీకుండా ప్రవర్తించే వదినలూ; సంఘంలో అలముకున్న విపరీత భావాలూ, చుట్టూ వాతావరణం ఆశ్లేషను ఆశ్లేషగా ఉండనీవు. ఆమె నాతో అల్లుకున్న అందమైనకల మధ్యలో ఆగిపోయినప్పుడు, ఆమె తనని తను తిట్టుకుంటుంది. భవిష్యత్తును చీకటిగా చూస్తుంది. కట్నం యిస్తేనేగాని నేను కాని పెళ్ళికొడుకులూ, నాకడకు నేనూ ఆమెనొక విధంగా మోసంచేశాననే అనుకుంటుంది.

కాని నేనేం చేయను!?

కామాక్షి నేం చేయను ???